This Question Paper contains 4 Printed Pages.

# 21T(A)

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part-A** on a separate answer book.*
2. *Attach the given outline map of the **India** with the answer book of **Part-A.***

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 35***

## SECTION - I

*5×2=10*

**సూచనలు :** 1. ప్రతి గ్రూపు నుండి **రెండింటికి** తక్కువ కాకుండా ఏవేని **ఐదింటికి** సమాధానములు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

### GROUP - A

**1.** మీ ప్రాంతములో ఏయే అవసరాలకు నీటి కొనుగోలు, అమ్మకాలు జరుగుతున్నాయి? దీనిపై నియంత్రణ ఉండాలా?

**2.** ఈ క్రింది పట్టిక ఆధారంగా దిగువ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

**విశాఖపట్నం జనాభా**

| సంవత్సరము | జనాభా | మార్పు శాతంలో |
|---|---|---|
| 1951 | 1,08,042 | +53.8% |
| 1961 | 2,11,190 | +95.5% |
| 1971 | 3,63,467 | +72.1% |
| 1981 | 6,03,630 | +66.1% |
| 1991 | 7,52,031 | +24.6% |
| 2001 | 13,45,938 | +78.97% |
| 2011 | 20,35,690 | +51.2% |

**ప్రశ్నలు:**

(*i*) ఏ దశకంలో జనాభా మార్పు (శాతంలో) తక్కువగా ఉంది?

(*ii*) విశాఖపట్టణం జనాభా గణనీయంగా పెరగటానికి గల కారణమేమి?

3. క్రింది పేరాగ్రాఫ్‌ను చదివి, ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

గ్రామీణ ప్రాంతాలలో తగినన్ని ఉపాధి అవకాశాలు లేనందున, గ్రామీణ ఉపాధిలో తగినంత ఆదాయము లేనందున, ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారు.

**ప్రశ్న :** గ్రామీణ ప్రాంతం నుండి వలస వచ్చిన వాళ్ళు పట్టణ ప్రాంతములో ఉపాధి పొందే ఆర్థిక రంగాలు ఏవి? ఉదాహరణ లిమ్ము.


4. హిమాచల్ ప్రదేశ్‌లో మెరుగైన అక్షరాస్యతను సాధించటానికి దోహదపడిన అంశాలేవి?

## GROUP - B

5. పశ్చిమ ఆసియా దేశాలు భారతదేశం నుంచి నైపుణ్యం లేని కార్మికులనే ఎందుకు కోరుకుంటున్నారు?

6. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించడం ఉపయోగకరమేనా? ఏవేని రెండు ఉపయోగాలు తెల్పుము.

7. దిగువ యిచ్చిన గ్రాఫ్ ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.




**ప్రశ్నలు:** (*i*) బాణం గుర్తులు ఏమి సూచిస్తున్నాయి?

(*ii*) భారతదేశంలో సాగుభూమి పంపిణీలో అసమానతలు ఉన్నాయని మీరు అంగీకరిస్తారా?

8. ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గినపుడు, ఆహార ధాన్యాల లభ్యత పెరగడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలని నీవు అనుకుంటున్నావు?

## SECTION - II

*4×1=4*

**సూచనలు :** 1. క్రింది ప్రశ్నలలో **నాల్గింటికి** ఒకటి లేదా **రెండు** వాక్యాలలో సమాధానములు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు.

9. కొన్ని ప్రదేశాలు చక్కని నివాస ప్రాంతాలుగా ఎక్కువ మందిని ఆకర్షించడానికి గల కారణం ఏమిటి?

10. మహానగరాలు అని వేటిని పిలుస్తాము? ఉదాహరణ నిమ్ము.

11. విటమిన్లు పుష్కలంగా లభించే ఆహార పదార్థాలకు రెండు ఉదాహరణ లిమ్ము.

**12.**

| తేదీ | ప్రదేశం : .............................. | | ప్రదేశం : .............................. | |
|---|---|---|---|---|
| | సూర్యోదయం | సూర్యాస్తమయం | సూర్యోదయం | సూర్యాస్తమయం |
| 5, జనవరి | 05:59 | 16:37 | 07:20 | 18:05 |

**ప్రశ్న :** పై పట్టికను పరిశీలించి, అహ్మదాబాద్, ఇంఫాల్‌ల సూర్యోదయం, సూర్యాస్తమయాలను తెలిపేవి ఏవి?

**13.** F.C.I. ను విస్తరింపుము.

**14.** రాంపురం గ్రామములో మధ్య తరగతి, పెద్ద రైతులు వ్యవసాయ కూలీలు తమ దగ్గర పని చేయటానికి ఏమి చేస్తారు?

## SECTION - III

*4×4=16*

**సూచనలు :** 1. ప్రతి గ్రూపు నుండి **రెండేసి** ప్రశ్నల చొప్పున ఏవేని **నాల్గింటికి** సమాధానములు వ్రాయండి.


2. ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

### GROUP - A

**15.** తూర్పు తీర మైదాన ప్రాంతాలు, పడమటి తీర మైదాన ప్రాంతాల మధ్య గల పోలికలు, తేడాలు వివరించండి.

**16.** భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలేవి?

**17.** క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.




**ప్రశ్నలు :** (*a*) పైన ఇచ్చిన గ్రాఫ్ ఏమి తెలియజేస్తుంది?

(*b*) అతి తక్కువ స్త్రీ, పురుష నిష్పత్తి ఏ సంవత్సరములో నమోదు అయినది?

(*c*) ప్రస్తుతం భారతదేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి ఎలా ఉన్నది?

(*d*) స్త్రీల సంఖ్య 935 కంటే ఎక్కువగా ఎన్ని సార్లు నమోదు అయింది?

**18.** హివారే బజారులాగానే భూగర్భ జలాల నియంత్రణ ప్రధానంగా ప్రజలే చేయాలా? మీ అభిప్రాయాన్ని తెలపండి.

## GROUP - B

**19.** భారత ప్రభుత్వం విదేశీ పెట్టుబడి, వాణిజ్యాలపై అవరోధాలు కల్పించడానికి గల కారణాలు ఏమిటి? ఈ అవరోధాలను తొలగించాలని ఎందుకు అనుకున్నది?

**20.** పర్యావరణ పరిరక్షణ ప్రత్యక్షంగా ప్రభావితులయ్యే సమూహాలకే కాకుండా మనందరికీ కూడా ఎంతో కీలకమైనది. కొన్ని ఉదాహరణలతో వివరించండి.

**21.** క్రింది పట్టికను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

**డిసెంబరు 2011వ సంవత్సరములో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ కూలి రేట్లు**

**(రూపాయలలో)**

| కార్మికులు | దున్నటం | విత్తటం | కలుపు తీయడం | నాట్లు వేయడం | కోత | పోత | నూర్పిడి | ప్రత్తి ఏరడం |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | – | 164 | 168 | 152 | – |
| స్త్రీలు | – | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

**ప్రశ్నలు :** (*a*) పురుషులు మాత్రమే చేస్తున్న పనులు ఏవి?

(*b*) స్త్రీలు మాత్రమే చేస్తున్న పనులు ఏవి?

(*c*) ఏయే పనులలో స్త్రీ, పురుషుల కూలి రేట్లలో వ్యత్యాసం ఉన్నది?

(*d*) పురుషుల కంటే స్త్రీలకు తక్కువ కూలి ఇవ్వడానికి కారణం ఏమిటి?

**22.** వ్యవసాయంలో జీవవైవిధ్యత భారతీయ రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెల్పుము.

## SECTION - IV

*5×1=5*

**సూచనలు :** మీకు ఇవ్వబడిన **భారతదేశ** పటంలో క్రిందివానిని గుర్తించండి.

**23. Group - A**

1. ఊటి  2. ఛోటానాగపూర్ పీఠభూమి  3. లూనీ నది

4. ఢిల్లీ  5. లక్ష దీవులు

**లేదా**

**Group - B**

1. కాశ్మీరు  2. హిమాలయ పర్వతాలు  3. తపతి నది

4. కెనరా తీరము  5. ఇందిరా పాయింట్

This Question Paper contains 4 Printed Pages.

**21T(B)**

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

**గమనిక :** ఈ క్రింది సమాధానములను ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి **Part-B** ప్రశ్నాపత్రాన్ని **Part-A** జవాబు పత్రానికి జతచేయుము.

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 15***

***Note :***
1. *Answer **all** the questions.*
2. *Each question carries ½ mark.*
3. *For question from 1 to 20, answers are given under A, B, C and D. Candidate must use the CAPITAL LETTERS while answering the multiple choice questions.*
4. *Marks will **not** be awarded in case of any over-writing, re-writing or erased answers.*

**I. సరియైన సమాధానమును ఎన్నుకొని బ్రాకెట్లలో వ్రాయండి.** *20×½=10*

**1.** మిష్మి కొండలు గల రాష్ట్రము [ ]

(A) జమ్ము కాశ్మీర్ (B) అస్సాం

(C) అరుణాచల్ ప్రదేశ్ (D) మేఘాలయ

**2.** భారతదేశం మధ్యగా పోవుచున్న అక్షాంశ రేఖ ........ [ ]

(A) భూమధ్యరేఖ (B) కర్కటరేఖ

(C) మకరరేఖ (D) పైవన్నీ

**3.** భారతదేశానికి అత్యధిక వర్షపాతాన్ని కలుగజేసేవి ...... [ ]

(A) నైఋతి ఋతుపవనాలు (B) ఈశాన్య ఋతుపవనాలు

(C) స్థానిక పవనాలు (D) పైవన్నీ

4. ఈ క్రింది వానిలో హిమాలయ నది కానిది .......... [ ]

(A) గంగా (B) సింధు

(C) బ్రహ్మపుత్ర (D) మహానది

5. భారతదేశ కాల నిర్ణయ రేఖ .......... [ ]

(A) 82° 30′ ల తూర్పు రేఖాంశము (B) 98° 27′ ల తూర్పు రేఖాంశము

(C) 92° 30′ ల తూర్పు రేఖాంశము (D) 73° 30′ ల తూర్పు రేఖాంశము

6. అన్నామలై కొండలలో ఎత్తైన శిఖరము .......... [ ]

(A) అనైముడి (B) దొడబెట్ట

(C) గురుశిఖర్ (D) ఆరోయకొండ

7. భారతదేశంలో అవ్యవస్థీకృత రంగంలో పని చేస్తున్న వారి శాతము ......... [ ]

(A) 65 (B) 75

(C) 83 (D) 92

8. క్రింది ప్రాంతాలలో అతి తక్కువ వర్షపాతం, ఉష్ణోగ్రతలు నమోదు కాబడే ప్రాంతం ......... [ ]

(A) లేహ్ (B) ఢిల్లీ

(C) చెన్నై (D) జైపూర్

9. సింధు నది ఈ దేశం గుండా ప్రవహిస్తుంది .......... [ ]

(A) పాకిస్తాన్ (B) చైనా

(C) బంగ్లాదేశ్ (D) జపాన్

10. భారత దేశములో రెండవ పెద్ద నగరము .......... [ ]

(A) ముంబై (B) పంజాబ్

(C) ఢిల్లీ (D) చెన్నై

11. నివాస ప్రాంతం గూర్చి అర్థం చేసుకోవడానికి పరిశీలించాల్సిన మౌలిక విషయాలు .......... [ ]

(A) ప్రదేశం (B) పరిస్థితి

(C) ఆ ప్రదేశం యొక్క చరిత్ర (D) పైవన్నీ

**12.** ప్రతి సంవత్సరము భారతదేశము నుండి పశ్చిమాసియా దేశాలకు వలస వెళ్లుచున్న వారి సంఖ్య .......... [ ]

(A) 2 లక్షలు (B) 3 లక్షలు
(C) 5 లక్షలు (D) 4 లక్షలు

**13.** భారతదేశంలోని ఈ రాష్ట్రంలో పాఠశాల విద్యా విప్లవం ప్రారంభమయినది .......... [ ]

(A) మహారాష్ట్ర (B) పంజాబ్
(C) హిమాచల్ ప్రదేశ్ (D) ఉత్తర ప్రదేశ్

**14.** క్రింది వారిలో వ్యవస్థీకృత రంగానికి చెందని వారు .......... [ ]

(A) పోస్ట్‌మాన్ (B) డాక్టర్
(C) టీచర్ (D) వ్యవసాయ కూలీ

**15.** ఈ క్రింది వానిలో ఖరీఫ్ పంట కానిది .......... [ ]

(A) వరి (B) గోధుమ
(C) జొన్న (D) సజ్జ

**16.** గ్రామీణ ప్రాంతాలలో పని చేసే వ్యక్తికి సగటున కావలసిన కాలరీలు (కి.గ్రా.) ......... [ ]

(A) 200 (B) 2,100
(C) 2,400 (D) 2,300

**17.** టాటా కంపెనీ ఉత్పత్తి చేసేది .......... [ ]

(A) వాహనాలు (B) రంగులు
(C) మందులు (D) వస్త్రాలు

**18.** జీవించే హక్కుకు సంబంధించిన రాజ్యాంగ అధికరణం .......... [ ]

(A) 21వ అధికరణం (B) 22వ అధికరణం
(C) 23వ అధికరణం (D) 24వ అధికరణం

**19.** భారతదేశంలో లింగ వివక్షత తక్కువగా ఉన్న రాష్ట్రము .......... [ ]

(A) కేరళ (B) తమిళనాడు
(C) హిమాచల్ ప్రదేశ్ (D) మహారాష్ట్ర

**20.** 'ధారావి' మురికివాడ ఈ నగరంలో కలదు. [ ]

(A) ఢిల్లీ (B) ముంబాయి

(C) అహ్మదాబాద్ (D) కోల్‌కతా

**II. క్రింది ఖాళీలను పూరింపుము. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.** *5×½=2½*

**21.** దక్కన్ పీఠభూమి ఉత్తర సరిహద్దు ..................................................

**22.** U.N.D.P. ని విస్తరించగా ..................................................

**23.** ఉత్పత్తికి అవసర మయిన ముడి సరుకులు మరియు డబ్బును .................................... పెట్టుబడి అంటారు.

**24.** ఒక సంవత్సరములో ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగు చేయడాన్ని .................................... సాగు అంటారు.

**25.** పశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలలో నియంతలను తొలగించటానికి చేపట్టిన విప్లవ కాలాన్ని ప్రసార మాధ్యమాలు .................................... గా పేర్కొన్నాయి.

**III. క్రింది వాటిని సరియైన సమాధానములతో జతపరచుము.** *5×½=2½*

| ***Group - A*** | | ***Group - B*** |
|---|---|---|
| **26.** ఛోటానాగపూర్ పీఠభూమి | [ ] | (A) హైదరాబాదు |
| **27.** ఋతుపవనారంభం | [ ] | (B) ఖనిజాలు |
| **28.** రాజీవ్ గాంధీ అంర్జాతీయ విమానాశ్రయం | [ ] | (C) D.D.T. |
| **29.** దోమల నియంత్రణ | [ ] | (D) జూన్ |
| **30.** అక్షరాస్యులు | [ ] | (E) తమిళనాడు |
| | | (F) 7 సం॥లు పైబడిన చదవడం, వ్రాయడం వచ్చినవారు |